క్లుప్తంగా

త్యాగానికి ప్రతీక బక్రీద్

రాయచోటి/రాజంపేట : త్యాగం, సహనం, ఐక్యమత్యానికి ప్రతీకగా బక్రీద్ పండుగ నిలుస్తోందని వైఎస్సార్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డిలు అన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం స్ఫూర్తితో సత్యం, న్యాయం, ధర్మం, త్యాగం, సహనం, పరోపకారం, బాధ్యతాభావం అలవరుచుకోవాలని ఆయన కోరారు. దేవుడి దయతో ప్రజలందరూ ఆరోగ్యాలు, సుఖశాంతులతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ముస్లిం సోదరులకు ఎమ్మెల్యేలు శ్రీకాంత్ రెడ్డి, మేడా బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రత్యేక ప్రార్థనలకు సిద్ధం



ముస్తాబైన రాయచోటి రోడ్డులోని ఈద్గా

రాజంపేట టౌన్ : త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగను గురువారం ఘనంగా జరుపుకునేందుకు ముస్లింలు సర్వం సిద్ధం చేసుకున్నారు. ఈ సందర్భంగా ముస్లింలు పండుగకు అవసరమయ్యే సామాన్లు కొనుగోలు చేసేందుకు పట్టణానికి తరలివచ్చారు. కాగా ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనల కోసం ఆయా ఈద్గా కమిటీ పెద్దలు సమయాన్ని నిర్ణయించారు. పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఈద్గాలో ఉదయం 7:30 గంటలకు, మన్నూరు వద్ద ఉన్న ఈద్గాలో 7 గంటలకు, రాయచోటి రోడ్డులోని ఈద్గాలో 8 గంటలకు, ఇసుకపల్లె ఈద్గాలో 8:30 గంటలకు, ఎల్లాగడ్డ ఈద్గాలో 7:30 గంటలకు, పోలి ద్వారకానగర్ ఈద్గాలో 8:30 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభం కానున్నట్లు మత పెద్దలు తెలిపారు.

మెస్ చార్జీలను పెంచాలి

రాయచోటి అర్బన్ : ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులకు చెల్లించే మెస్, కాస్మటిక్ చార్జీలను ప్రభుత్వం వెంటనే పెంచాలని ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వర రావు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో నూతన ఏరియా కమిటీ ఎంపిక చేశారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ప్రశాంత్, లోకేష్‌లను ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శులుగా లోకేష్, గిరిబాబు, ఖాదర్‌వలి, ఉపాధ్యక్షులుగా వెంకటకుమార్, ఓబులేశు, బయన్నలను ఎన్నుకున్నారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్.శ్రీనివాసులు పాల్గొన్నారు. విద్యారంగ సమస్యలపై పోరాడుతామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

మహిళల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు



సంక్షేమ బావుటాను అందజేస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు : మహిళల ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని అనంతరాజుపేట పంచాయతీలోని మిట్టమీదపల్లె, నారాయణరాజుపోడు, దళితవాడ గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ కొరముట్ల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం ప్రజాదరణ పొందుతోందన్నారు. సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయన్నారు. అవినీతి రహిత పాలన అందించడమే కాకుండా మీకు అందరికీ తోడు నీడగా నిలుస్తున్న మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి మీరంతా బాసటగా నిలవాలని, ఆయనకు మీ అందరి దీవెనలు, ఆశీర్వాదాలు అందజేయాలని, మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ అన్నను చేయాలని కోరారు. ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకునే నూతన ఒరవడికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. గతంలో ఏదైనా ఒక పథకంలో లబ్ధి పొందాలంటే కాళ్లరిగేలా కార్యాలయాలు, నాయకులు చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ఆ పరిస్థితులకు పూర్తి భిన్నంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శవంతమైందని తెలియజేశారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా, అర్హత ఉండి ఏ సంక్షేమ పథకం అందకపోయినా తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. మిట్టమీదపల్లెలో నీటి సమస్య ఉందని బోరు వేయించమని అడగ్గా తక్షణం స్పందించిన కొరముట్ల సంబంధిత శాఖ ఏఈ రమేష్‌తో తక్షణం గ్రామానికి బోరు వేయించి మోటారు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, చెవ్వు శ్రీనివాసులరెడ్డి, ఎంపీటీసీలు జనార్దన్‌రాజు, బండారు మల్లి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, జెట్పీటీసీ రత్నమ్మ, మార్కెట్‌కమిటి చైర్మన్ సుబ్బరామరాజు, పట్టణ అధ్యక్షుడు సిహెచ్.రమేష్, పిఎల్.మణి, ఆదినారాయణ, శ్రీరామ్ వినోద్, మల్లు క్రిష్ణారెడ్డి, శంకర, అంజి, డమ్ము రఘు, దామర్ల సిద్దయ్య, సుబ్రమణ్యం, ముప్పాల క్రిష్ణంరాజు, పసుపులేటి దాము, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ విలేజ్ క్లీనిక్ ప్రారంభం

గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం వైఎస్సార్ విలేజ్ క్లీనిక్‌ను తీసుకువచ్చిందని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండలంలోని అనంతరాజుపేట 2 సచివాలయ పరిధిలో నిర్మించిన వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీల్లోనూ వివిధ ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేస్తూ ప్రజలకు అన్ని సౌకర్యాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వంలో డాక్టరే నేరుగా గ్రామాలలో రోగుల వద్దకు వచ్చి వైద్య సేవలు అందించే వ్యవస్థను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు.

విద్యాభివృద్ధిరస్తు

సంబేపల్లె : విద్యారంగంలో సంస్కరణలను చేపట్టి విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా అమ్మ ఒడి, వసతి దీవెన పథకాలను ప్రవేశపెట్టారు.పిల్లల చదువుకు భరోసా కల్పించించారు. నిరుపేద కుటుంబాల వారు విద్యకు దూరం కాకుండా ఉండేలా చర్యలు చేపట్టారు. దీంతో సంబేపల్లె మండలవ్యాప్తంగా పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వచ్చి చదువుకుంటున్నారు. ఫలితంగా నిరక్షరాస్యత బాగా తగ్గింది.

మండలంలో ప్రభుత్వ పాఠశాలలు: 75

విద్యార్థులు: 3,865

అమ్మ ఒడి ద్వారా చేకూరిన లబ్ధి: రూ.5,58,36,300



నా పేరు సి. సుబ్బమ్మ. మా కూతురు జ్యోతి సంబేపల్లె జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 8.వతరగతి చదువుతోంది. మూడు సంవత్సరాల నుంచి అమ్మ ఒడి డబ్బులు అందాయి. గొర్రెలు మేపు కొని జీవనం సాగిస్తున్నాం. ఇటువంటి సమయంలో మా పాపకు అమ్మ ఒడి డబ్బులు పడటం చాలా ఆనందం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌హన్‌రెడ్డికి రుణపడి ఉంటాం.



నా పేరు వెంకట శివకుమార్.ఆదర్శ పాఠశాలలో తొమ్మిదో తరగతి పూర్తి చేశా. సంబేపల్లె బీసీ వసతి గృహంలో ఉంటున్నా. జగన్ మామ మాలాంటి పేద విద్యార్థులకు వసతీ దీవెనతో బంగారు బాటలు వేస్తున్నారు. హాస్టల్‌లో మెనూ ప్రకారం ప్రతి రోజూ నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నారు. చిక్కీలు, రాగిజావ, గుడ్లు అందిస్తూ మా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. మళ్లీ జగన్ మామే ముఖ్యమంత్రిగా ఉండాలి.



సంబేపల్లె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

అభివృద్ధి పనులకు నిధుల మంజూరు

రాజంపేట టౌన్ : మున్సిపాలిటీ అధివృద్ధికి ప్రభుత్వం తొలి విడతగా రూ.26 కోట్లు మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో బుధవారం చైర్మన్ విలేకరులతో మాట్లాడారు. మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరు చేయాలని ఇది వరకు తాము సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి కోరినట్లు పేర్కొన్నారు. సీఎం అప్పుడే సానుకూలంగా స్పందించారన్నారు. అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలను రూపొందించి పంపాలని సీఎం సూచించారన్నారు. ప్రణాళికలను పంపిన అనంతరం సీఎం ఇచ్చిన హామీ మేరకు తొలివిడతగా రూ.26 కోట్లు మంజూరు చేస్తుండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నిధులను మార్కెట్ అభివృద్ధికి, రామ్‌నగర్‌లోని క్రిమిటోరియం గ్యాస్ కన్వెన్షన్ అలాగే సుద్దగుంతల్లో రైతుబజారు ఏర్పాటు, పలు సచివాలయాలకు సొంత భవనాల నిర్మాణానికి ఉపయోగించనున్నట్లు తెలిపారు. రోడ్ల విస్తరణకు అవసరమయ్యే నిధుల కోసం ప్రభుత్వం ఇదివరకే ప్రతిపాదనలు పంపమని సూచించిందని, దీంతో రూ.51 కోట్లు అవసరమవుతాయని తాము ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. కాగా నీటి వనరుల కోసం అమృత్ 2.0 పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మున్సిపాలిటీకి రూ.30.12 కోట్లు మంజూరు చేయనున్నందున ఆ నిధులతో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డిల తమవంతు సహాయ, సహకారాలు అందిస్తుండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కాగా మున్సిపాలిటీ అభివృద్ధికి సీఎం సంపూర్ణంగా సహకరిస్తున్నందుకు ఈసందర్భంగా పోలా శ్రీనివాస్‌రెడ్డి సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

ఏకాగ్రతతో చదివితే భవిష్యత్తు

లక్కిరెడ్డిపల్లె : ఏకాగ్రతతో చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంఈఓ చక్రేనాయక్ పేర్కొన్నారు. బుధవారం ఏపీ మోడల్ స్కూల్‌లో ఆయన విద్యార్థులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం పేద విద్యార్థులకు వరం లాంటిందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికీ జేవీకిట్లు అందాయా లేదని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఎంఈఓ–2 వెంకటసుబ్బయ్య ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమ్మఒడితో సంపూర్ణ అక్షరాస్యత

సంబేపల్లె : అమ్మఒడి విద్యార్థుల పాలిట ఒక వరమని సంబేపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి అన్నారు. అమ్మఒడి నాలుగో విడత పంపిణీ సందర్భంగా బుధవారం పాఠశాలలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల చదువులకు పేదరికం అడ్డంకి కాకుండా, సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా జగనన్న అమ్మఒడి పథకాన్ని వరుసగా నాలుగో ఏడాది రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిందన్నారు. పాఠశాలల్లో డ్రాపౌట్స్‌ను గణనీయంగా తగ్గించాలనే ఉద్దేశంతో ఈ పథకానికి కనీసం 75 శాతం హాజరు ఉండాలని నిర్ణయించిందన్నారు. పథకాలను పూర్తి ప్రయోజనం చేకూర్చుకొని విద్యార్థులు ప్రపంచంతో పోటీపడగలిగే పరిస్థితి వస్తుందన్నారు.

మఠం నిర్మాణానికి విరాళం అందజేత



చెక్కును అందిస్తున్న దృశ్యం

రైల్వేకోడూరు అర్బన్: పట్టణంలోని కొత్త కోడూరులో బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఆదిశంకరాచార్యుల వారి మఠం నిర్మాణానికి బుధవారం ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి ముక్కా సాయి వికాస్‌రెడ్డి రూ.50 వేల చెక్కును అందచేశారు. కార్యక్రమంలో నాయకులు, మఠం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి వెండి నగల వితరణ

రాజంపేట : తాళ్లపాకలోని శ్రీ చెన్నకేశవస్వామి వారి ఆలయానికి వెండి నగలను బుధవారం ఏపీ నాయ్యవృతి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తోటా శ్రీనివాసధీరజ్ అందజేశారు. గ్రామస్తులు, భక్తుల సహకారంతో పంచలోహ ఉత్సవమూర్తి విగ్రహాలను, జాతి రత్నాల వెండి కంఠహారం, వెండి యజ్ఞోపవీతమును, జాతి రత్నాల వెండి ఉదర త్రాణమును, టేకు ఉత్సవ పీఠాన్ని టీటీడీ ఒంటిమిట్ట ఉప కార్యనిర్వహణాధికారి నటేష్‌బాబుకు అందజేశారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలాజీ, సర్పంచ్ గౌరీశంకర్, అర్చకులు నరేష్, సుకుమార్‌రెడ్డి, చందు, తులసిరామ్, వెంకీ, మల్లికార్జునరాజు, తిరుపతిరాజు పాల్గొన్నారు.

ఆరోపణలు నిరూపిస్తే రాజీనామాలకు సిద్ధం

- నిరూపించలేకపోతే టీడీపీని మూసేస్తారా అంటూ ప్రశ్నించిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, గాలివీడు, రామాపురం నేతలు

రాయచోటి అర్బన్/గాలివీడు/రామాపురం : నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండే ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేకనే టీడీపీ నేతలు దిగజారి ఆరోపణలు చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా అన్నారు. బుధవారం తన ఛాంబర్‌లో ఆయన వైఎస్ఆర్‌సీపీ కౌన్సిలర్లతో కలసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజాభిమానం చూరగొనడంలో విఫలమైన టీడీపీ నేతలు నిరాశ, నిస్పృహలతో అసత్య ఆరోపణలతో కూడిన పోస్టులు పెట్టి లబ్ధి పొందాలని చూస్తుండటం దారుణమన్నారు. కరోనా సమయంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి రేషన్ బియ్యం అమ్ముకున్నారనే ఆరోపణలు విశ్వసనీయత లేనివన్నారు. కరోనా సమయంలో శ్రీకాంత్ రెడ్డి వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలను చైతన్యపరచి ప్రజలకు అన్ని రకాలుగా తోడు ఉండేలా ఎంతో కృషి చేశారన్నారు. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ప్రజలందరికి ఉచితంగా ఆనందయ్య మందును ఇంటింటికి పంపిణీ చేయించినట్లు గుర్తు చేశారు. కరోనా సమయంలో ప్రాణాలకు భయపడి, ప్రజా సంక్షేమాన్ని గాలికి వదలివేసి ఇళ్ళలో దాక్కున్న టీడీపీ నేతలు నేడు తమ రాజకీయ లబ్ధి కోసం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిపై నిందలు వేయడం శోచనీయంగా ఉందన్నారు. ఆరోపణలు నిరూపిస్తే తమ పదవులకు రాజీనామాలు సమర్పించి, రాజకీయ సన్యాసం చేస్తామని, నిరూపించలేక పోతే టీడీపీని మూసేస్తారా ? అంటూ ప్రశ్నించారు. సమావేశంలో కౌన్సిలర్లు గౌస్‌ఖాన్,సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, ఆసిఫ్‌అలీఖాన్, వైఎస్ఆర్‌సిపి నేతలు జానం రవీంద్రయాదవ్, ఫయాజ్ అహమ్మద్, లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాధరెడ్డి, జెడ్పీటీసీ వెంకటరమణ, సూరం వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్ నాగభూషన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రవిశంకర్‌రెడ్డి, లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆవుల నాగభూషణ్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు ఖాదర్‌మోహిద్దీన్ (ఎస్‌కే), గాలివీడు మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

నేలకొరిగిన చెట్టు

ఓబులవారిపల్లె : మండల పరిధిలోని చిన్నఓరంపాడు పీర్ల చావిడీ సమీపంలోని ప్రాథమిక పాఠశాలపై బుధవారం సాయంత్రం పురాతన వేపచెట్టు ఒక్కసారిగా నేలకు ఒరిగింది. సాయంత్రం విద్యార్థులు ఎవరూ లేని సమయంలో ఈ ప్రమాదం జరగడంతో పెనుప్రమాదం తప్పింది. పూరాతన చెట్టు పాఠశాలపై పడటంతో విద్యుత్‌కు అంతరాయం కలిగింది. అయితే ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

మెటీరియల్ అందజేత

పుల్లంపేట : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) ఆధ్వర్యంలో స్థానిక బీపీ శేషయ్య సంస్కృత ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా హిందీ మెటీరియల్స్ అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మురళి, ఎస్టీయూ మండల అధ్యక్షుడు హరినాథ్, ఎస్టీయూ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సయ్యద్ సర్తాజ్ హుస్సేన్, సంస్కృత ఉపాధ్యాయునీ సీహెచ్ శ్రవంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సేవే జీవిత పరమార్థం



నూతన వస్త్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

సంబేపల్లె : సేవే జీవిత పరమార్థం అని మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గుట్టపల్లె మాజీ సర్పంచ్ పద్మావతమ్మ జ్ఞాపకార్థం గుట్టపల్లెలో వారి కుటుంబసభ్యులు ఎం.చిదంబరంరెడ్డి, కిషోర్‌కుమార్‌రెడ్డిలు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సిపి రాష్ట్రకార్యదర్శి చిదంబరం రెడ్డి గుట్టపల్లె, ఎస్.సోమవరం గ్రామాలకు చెందిన సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ, గ్రామసేవకులు, ఉపాధి సిబ్బందికి రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ నిర్మలాదేవితో కలిసి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉదయకుమార్‌రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

మామిడిలో కొమ్మ కత్తిరింపులు తప్పనిసరి

నందలూరు(రాజంపేట) : కొమ్మకత్తిరింపులో మామిడి రైతులు అవగాహన పెంచుకోవాలని రాజంపేట ఉద్యాన అధికారి జి.సురేష్‌బాబు అన్నారు. బుధవారం వైసీపల్లె రైతుభరోసా కేంద్రం పరిధిలో మామిడి రైతులకు కాయకోత అనంతరం చేపట్టవలసిన కొమ్మకత్తిరింపుల విధానంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాయకోత అనంతరం చెట్లకు 15 నుంచి 29 రోజుల విశ్రాంతి ఇచ్చి కొమ్మ కత్తిరింపులు చేపట్టాలన్నారు. కత్తిరింపుల చేసిన వెంటనే చెట్టు మొత్తం తడిచేలా కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. మామిడి రైతులు జూన్, జులై నెలలో కత్తిరింపులు కచ్చితంగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయండి

రాజంపేట రూరల్ : ఆదిలోనే కుష్టు వ్యాధిని గుర్తించి దాని నిర్మూలనకు కృషి చేయాలని డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ ఎస్.చెన్నకృష్ణ వైద్య సిబ్బందికి పిలుపునిచ్చారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో బుధవారం కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా న్యూక్లియస్ మెడికల్ అధికారి విష్ణు ముఖ్య అతిథిగా పాల్గొని కుష్టు నిర్మూలనకు తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. అదే విధంగా చర్మంపైన స్పర్శ లేని మచ్చలున్న వారిని మొదటగా గుర్తించి వైద్య సేవలు అందించాలని కోరారు. ఇదే సమయంలో ఎర్రని లేక రాగిరంగు మచ్చలు ఉంటే వాటిని ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్యం అందిస్తే అంగవైకల్యంను అరికట్టవచ్చని తెలియజేశారు. అవగాహన కార్యక్రమమంలో లెప్రసీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌజన్య, పీపీ యూనిట్ మెడికల్ అధికారులు డాక్టర్ లక్ష్మీప్రసన్న, డాక్టర్ వికాస్, యూపీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ అశోక్, డాక్టర్ మస్తాని, సీహెచ్ఓ గౌరవ అధ్యక్షులు పిల్లి పిచ్చయ్య, సూపర్‌వైజర్‌లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు అందాలన్నదే లక్ష్యం

రాయచోటి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకం ప్రజలకు శ్రీరామరక్ష అని వైఎస్సార్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం రాయచోటిలో ఎమ్మెల్యే పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ఎంతో సదుద్దేశంతో చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, వలంటీర్లు అధికారులతో కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జగనన్న సురక్ష ప్రధాన లక్ష్యం ప్రజా సమస్యలను పరిష్కరించడం, అవసరమైన ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించడం, సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించి వారికి త్వరితగతిన పథకాలు అందేలా చేయడమన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్ళి విజయవంతం చేయాలని శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

నిబద్ధతతో పనిచేసినప్పుడే చిరకాల గుర్తింపు



బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

రాజంపేట టౌన్ : ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేసినప్పుడే ప్రజల్లో వారికి చిరకాల గుర్తింపు లభిస్తుందని మండల విద్యాశాఖ అధికారులు గంగిరెడ్డి, సుబ్బరాయుడు తెలిపారు. స్థానిక ఐదవ వార్డు ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎంగా పనిచేసి ఎన్టీఆర్ కాలనీకి బదిలీ అయిన మల్లు నరసారెడ్డితో పాటు ఆ పాఠశాలలో పనిచేసి వివిధ పాఠశాలలకు బదిలీ అయిన రత్నకుమారి, బాలచౌడేశ్వరీ, సుబ్బరత్నలను ఎంఈఓలు బుధవారం ఐదవ వార్డు పాఠశాలలో ఘనంగా సన్మానించారు.